క్లుప్తంగా

గుడి గోపుర నిర్మాణానికి విరాళం అందజేత



ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందజేస్తున్న కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి

గుర్రంపోడు: మండలంలోని కొప్పోలు గ్రామంలో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ గోపురం నిర్మాణానికి కేసీఆర్‌ ఫౌండేషన్‌ చైర్మన్‌, సినీ హీరో అల్లు అర్జున్‌ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం రూ.1,00,116 చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల పిలుపు మేరకు స్వామివారి దర్శనానికి రాగా గ్రామ సర్పంచ్‌ జ్యోతీలింగారెడ్డి గుడి గోపురం కూలిపోయే స్థితిలో చెప్పడతో తన వంతు సాయంగా విరాళం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్‌ తన్నీరు నాగేశ్వర్‌, ఉప సర్పంచ్‌ ఆగయ్య, కొత్త నాగరాజు, దైద శ్రీనివాస్‌రెడ్డి, లెంకల అశోక్‌రెడ్డి, పురోహితులు అన్నెపర్తి శివాజీ శర్మ, రామకృష్ణ శర్మ, బైరవోని నగేష్‌ తదితరులు పాల్గొన్నారు.

మేఘాలయ రాష్ట్ర ఇన్‌చార్జిగా రవినాయక్‌



దేవరకొండ: ఆదివాసీ జాతీయ కాంగ్రెస్‌ మేఘాలయ రాష్ట్ర ఇన్‌చార్జిగా దేవరకొండకు చెందిన డా. రవినాయక్‌ నియమితులయ్యారు. తన నియామకాన్ని ఆదివాసీ కాంగ్రెస్‌ జాతీయ అధ్యక్షుడు శివాజీరావ్‌ మోఘే జారీ చేశారని మంగళవారం రవినాయక్‌ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రవినాయక్‌ ప్రస్తుతం ఆదివాసీ జాతీయ కాంగ్రెస్‌ జాయింట్‌ కోఆర్డినేటర్‌గా కొనసాగుతున్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్‌ వైస్‌చైర్‌పర్సన్‌ పార్వతమ్మ తదితరులు

హాలియా: అనుముల మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో హాలియా బస్టాండ్‌ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం మున్సిపల్‌ వైస్‌చైర్‌పర్సన్‌ వెంపటి పార్వతమ్మశంకరయ్య, రైస్‌ మిల్లర్స్‌ అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు వీరమల్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కొండూరు గణేష్‌, కోశాధికారి పాంపాటి శ్రీనివాస్‌, సంఘం నాయకులు చీదె లింగయ్య, యాద ఈదయ్య, రేపాల వెంకన్న, కొత్తమాసు శ్రీనివాస్‌, కొండూరు శోభన్‌బాబు, వెంకటేశ్వర్లు, బచ్చు వెంకన్న, ఊర శ్రీకాంత్‌, గొట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేపర్‌ లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్‌

మిర్యాలగూడ టౌన్‌: పదో తరగతి పరీక్ష పేపర్ల లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్‌ డిమాండ్‌ చేశారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని బీసీ హాస్టల్‌లో జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరుసగా రెండు రోజులు ప్రశ్నపత్రాలు లీకవ్వడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పలు పరీక్షల ప్రశ్నపత్రాలు లీకైన ఘటన మరువక ముందే పదో తరగతి పరీక్ష పేపర్లు లీకవుతుండడంతో ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. విద్యాశాఖ నిర్లక్ష్య కారణంగానే ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతున్నాయని అన్నారు. సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు, మహేష్‌, వంశీ, సంజయ్‌, కిరణ్‌, కోటేశ్వర్‌రావు, వరప్రసాద్‌, కృష్ణ, శ్రీనివాస్‌, సూర్య, యాదగిరి తదితరులున్నారు.

మొక్కల పెంపకం లక్ష్యాన్ని చేరుకోవాలి

మిర్యాలగూడ అర్బన్‌: నర్సరీలలో మొక్కల పెంపకం వంద శాతం పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని దిలావర్‌పూర్‌, బల్లునాయక్‌తండా, టీక్యాతండా గ్రామాలలోని నర్సరీలను ఆమె పరిశీలించి మాట్లాడారు. అనంతరం వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధిపై పట్టింపేదీ..?

- ప్రభుత్వ పథకాలపై అవగాహన కరువు
- డిండి మత్స్యశాఖ సొసైటీలో సభ్యత్వాలు కల్పించకుండా కాలయాపన
- చేపల మార్కెట్‌ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు

డిండి: మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టులో చేపల వేటనే జీవనాధారం చేసుకొని దాదాపు 1000 మత్స్యకార కుటుంబాలు బతుకుతున్నాయి. కానీ మత్స్యకారుల అభివృద్ధిని సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. మత్స్యకారుల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినప్పటికీ వాటిపై అవగాహన కల్పించడంతో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మత్స్యకారులు వాపోతున్నారు. చేపల వేట కొనసాగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ప్రాజెక్టు నీటిలో పడి మరణించిన మత్స్యకారుడికి ప్రభుత్వం నుంచి సాయం అందాలంటే ఇన్సూరెన్స్‌ చేయించుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలున్నపటికీ, దానిపై అవగాహన కల్పించకపోవడమే అధికారుల నిర్లక్ష్యానికి ఉదాహరణగా పలువురు చెబుతున్నారు. మత్స్యశాఖ సొసైటీలో దాదాపు 100 మందికి నూతన సభ్యత్వం ఇవ్వాలని గత కొన్నేళ్లుగా అడుగుతున్నా సొసైటీతో పాటు సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చేపల మార్కెట్‌ కలేనా..

మత్స్యకారులు ఆర్థికంగా ఎదుగుదల కోసం డిండి ప్రాజెక్టులో ప్రతి ఏటా దాదాపు 15లక్షల చేప పిల్లలను ఉచితంగా వదులుతున్నారు. కానీ చేపలను విక్రయించేందుకు స్థానికంగా మార్కెట్‌ లేకపోవడంతో వాటిని ఇతర ప్రాంతాలకు తరలించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని మత్స్యకారులు వాపోతున్నారు. మార్కెట్‌ ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు వినతులు అందజేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ప్రభుత్వ కల కలగానే మిగులుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



డిండిలో చేప పిల్లలు వదులుతున్న మండలి చైర్మన్‌ గుత్తా, ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ (ఫైల్‌)

సొసైటీ సభ్యులదే బాధ్యత

డిండి మత్స్యశాఖ సొసైటీలో సభ్యత్వం కల్గిన మత్స్యకారులు ఇన్సూరెన్స్‌ చేసుకోవాలని ఇప్పటి వరకే సొసైటీ కమిటీ సభ్యులకు తెలియజేశా. కానీ ఇప్పటి వరకు ఒక్కరు కూడా ఇన్సూరెన్స్‌ చేసుకోలేదు. మత్స్యకారులకు ఇన్సూరెన్స్‌ చేసుకోవాలని సమాచారం ఇచ్చే బాధ్యత స్థానిక సొసైటీ కమిటీ సభ్యులదే.

– మారయ్య, ఎఫ్‌డీఓ

అవగాహన కల్పించడం లేదు



చేపల వేటకు వెళ్లినప్పుడు ప్రమాదాలు జరిగి మరణిస్తే ప్రభుత్వ సాయం అందడానికి ఇన్సూరెన్స్‌ చేయించుకో వాలి మత్స్యశాఖ నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. ప్రభుత్వం నుంచి మత్స్యకారులకు మంజూరువుతున్న సంక్షేమ పథకాలపై ఎన్నడూ కూడా సంబంధితాధికారులు అవగాహన కల్పించలేదు.

– బల్మెల బాలస్వామి మత్స్యకారుడు, డిండి

త్వరలో నివేదిక పంపిస్తాం



డిండి ప్రాజెక్టులో చేపల వేట చేస్తూ మత్స్య సొసైటీలో సభ్యత్వం లేని మత్స్యకారులకు త్వరలోనే నూతన సభ్యత్వాలు ఇచ్చేలా నివేదికను తయారు చేసి సంబంధిత అధికారులకు పంపిస్తాం. అదే విధంగా ఇన్సూరెన్స్‌ చేసుకోవాలని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రతి మత్స్యకారునికి తెలియజేస్తాం.

– మేకల కాశన్న, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్‌, డిండి

గ్రామాల్లో విద్యుత్‌ సమస్యలు పరిష్కరించాలి

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌

దేవరకొండ: దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న విద్యుత్‌ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే రమావత్‌ రవీంద్రకుమార్‌ అధికారులకు సూచించారు. మంగళవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్‌శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో విద్యుత్‌ లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లో విద్యుత్‌ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు మారదరం సునీత, వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీలు మారుపాకుల అరుణ, రమావత్‌ దస్రు, నాయకులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ముక్తాల సర్వయ్య, రాజేని వెంకటేశ్వర్‌రావు, వల్లపురెడ్డి, వెంకటేశ్వర్‌రావు, కేసాని లింగారెడ్డి, బింతపల్లి సుభాష్‌, కుంభం శ్రీనివాస్‌గౌడ్‌, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనులు పూర్తిచేయాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

అడవిదేవులపల్లి: మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పెండింగ్‌ పనులు పూర్తిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సూచించారు. మంగళవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ ధనావత్‌ బాలాజీనాయక్‌ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్‌ సమస్య తీవ్రంగా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. విద్యుత్‌ అధికారులు నిర్లక్ష్యం వీడి గ్రామాల్లో నెలకొన్న విద్యుత్‌ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండలంలో మిషన్‌ భగీరథ నీటిని సక్రమంగా సరఫరా చేయాలని అన్నారు. పెండింగ్‌ పనులతో పాటు మన ఊరు-మన బడి కార్యక్రమంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేయాలన్నారు. అటవీ భూములు, ప్రభుత్వ భూములపై ఉమ్మడి సర్వే నిర్వహించి అర్హులైన రైతులందరికీ పట్టాలు పాసుపుస్తకాలు అందించాలన్నారు. కార్యక్రమంలో టీఎస్‌ఎస్‌ వైస్‌ ప్రెసిడెంట్‌ దుర్గంపూడి నారాయణరెడ్డి, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్‌, వైస్‌ ఎంపీపీ కూరాకుల మల్లేశ్వరి, ఎంపీడీఓ మహ్మద్‌ షరీఫ్‌, తహసీల్దార్‌ రఘు, ప్రభుత్వ వైద్యాధికారి ఉపేందర్‌, ఎంపీఓ రూస్తుం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌ నాగమణి, విద్యుత్‌ శాఖ అధికారి శ్రీనివాస్‌, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పేపర్ల లీకేజీకి ప్రభుత్వమే బాధ్యత వహించాలి



సీఎం కేసీఆర్‌ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న యువజన కాంగ్రెస్‌ నాయకులు

హాలియా: పదో తరగతి తెలుగు, హిందీ పరీక్ష పేపర్లు లీకేజీకి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే బర్తరఫ్‌ చేయాలని యువజన కాంగ్రెస్‌ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్‌ డిమాండ్‌ చేశారు. టెన్త్‌ పేపర్ల లీకేజీని నిరసిస్తూ నియోజకవర్గ యువజన కాంగ్రెస్‌ ఆధ్వర్యంలో మంగళవారం హాలియా పట్టణంలో సీఎం కేసీఆర్‌ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెన్త్‌ పేపర్‌ లీకేజీతో కష్టపడి చదువుతున్న లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల అధికారుల మీద పెట్టే దృష్టిని పేపర్‌ లీకేజీ చేస్తున్న వ్యక్తులపై పెట్టాలని ఎద్దేవా చేశారు. పేపర్‌ లీకేజీకి బాధ్యత వహించి సీఎం కేసీఆర్‌, మంత్రి కేటీఆర్‌ రాజీనామా చేయాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్‌, అనుముల మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్‌ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మేరావత్‌ మునినాయక్‌, ప్రధాన కార్యదర్శి అమర్‌, తిరుమలగిరి(సాగర్‌) మండల యువజన అధ్యక్షుడు అనుముల ఆంజి, నాయకులు పోగురాల ఏసురాజు, ప్రకాష్‌రెడ్డి, కొండల్‌, గౌతమ్‌, నవీన్‌, విశ్వనాథ్‌ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మాడ్గులపల్లి: మండలంలోని బొమ్మకల్‌ వద్ద పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ నరేష్‌ తెలిపారు. బొమ్మకల్‌ గ్రామానికి చెందిన బొమ్మకంటి హరీష్‌, కుక్కడం గ్రామానికి చెందిన గుడుగుంట్ల శ్రీనివాస్‌ తమ ట్రాక్టర్ల ద్వారా పాలేరు వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

10 వరకు తలంబ్రాల బుకింగ్‌కు అవకాశం

మిర్యాలగూడ టౌన్‌: భద్రాచలంలోని రాములవారి కల్యాణోత్సవ తలంబ్రాల బుకింగ్‌కు ఈనెల 10వ తేదీ వరకు అవకాశం ఉందని మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్‌ బొల్లెద్దు పాల్‌ తెలిపారు. మంగళవారం మున్సిపల్‌ చైర్మన్‌ తిరునగరు భార్గవ్‌ ఆధ్వర్యంలో 50మంది ఆర్టీసీ సంస్థ ద్వారా తలంబ్రాలను బుకింగ్‌ చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్‌ చైర్మన్‌ భార్గవ్‌ మాట్లాడుతూ.. భద్రాచలంలో కల్యాణాన్ని చూడలేని భక్తులకు తలంబ్రాలు తీసుకొచ్చేందుకు ఆర్టీసీ సంస్థ ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌ కమిషనర్‌ రవీందర్‌సాగర్‌, కార్గో డిపో కోఆర్డినేటర్‌ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఆదేశాలు బేఖాతరు

నిడమనూరు: పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్‌ సెంటర్లను మూసి ఉంచాలని ఆదేశాలు ఉన్నప్పటికీ చాలా జిరాక్స్‌ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలను బేఖాతరు చేస్తున్నారు. మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలోని పరీక్ష జరుగుతున్న సమయంలోనూ జిరాక్స్‌ సెంటర్లను తెరిచే ఉంచడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, స్థానిక ఎస్‌ఐ శోభన్‌బాబు ఆధ్వర్యంలో పోలీస్‌ సిబ్బంది తెరిచి ఉంచిన జిరాక్స్‌ సెంటర్లను మూసి వేయించారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు



విద్యార్థులు చార్టులపై రాసిన చేతిరాతను పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటగిరి

మిర్యాలగూడ టౌన్‌: ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి అన్నారు. మంగళవారం పట్టణంలోని బంగారుగడ్డలో గల బ్రైట్‌ ఇంగ్లిష్‌ మీడియం స్కూల్‌లో విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు చదువుతో పాటు మానవ విలువలను కూడా నేర్పించాలన్నారు. విద్యార్థులు చేతిరాత చాలా అందంగా ఉందని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో టూటౌన్‌ సీఐ నర్సింహారావు, సామాజిక వేత్త డాక్టర్‌ మునీర్‌, చిలుకూరి బాలు, పాఠశాల కరస్పాండెంట్‌ అష్ఫాక్‌, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, రాజేశ్‌, రేణుక, బాషా, మంజుల, రేష్మ, రామాల్‌, విజయలక్ష్మి, రూప్సీ, నవీన, రహేమున్నీసా, సంధ్య, రమాదేవి, అఫ్రీన్‌, మానస, ఇఫ్రాత్‌, నజీర్‌ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ పార్టీతో ప్రయోజనం ఏమీ లేదు



తడకమళ్ల గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీఎల్‌ఆర్‌

మిర్యాలగూడ: బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం వలన రాష్ట్రంలోని ప్రజలకు ప్రయోజనం ఏమీ చేకూరలేదని కాంగ్రెస్‌ పార్టీ మున్సిపల్‌ ఫ్లోర్‌ లీడర్‌ బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్‌ఆర్‌) అన్నారు. కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్‌ సే హాత్‌ జోడో యాత్ర మంగళవారం మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ల గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామంలోని లింగమంతులస్వామి, వేణుగోపాలస్వామి ఆలయంలో బీఎల్‌ఆర్‌ ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను కొనసాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల మీదుగా మొత్తం 152 కి.మీ. మేర హాత్‌ సే హాత్‌ జోడో యాత్రను చేపట్టినట్లు తెలిపారు. ఈ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసిన బీఆర్‌ఎస్‌ ప్రభుత్వానికి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్‌, తమ్మడబోయిన అర్జున్‌, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కాంగ్రెస్‌, బీఆర్‌ఎస్‌లపై నమ్మకం లేదు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి



బీజేపీలో చేరిన కార్యకర్తలతో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి

త్రిపురారం: తెలంగాణ ప్రజలకు బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌ పార్టీలపై నమ్మకం లేదని, బీజేపీ అనుసరిస్తున్న విధానాలు నచ్చి ఇతర పార్టీల కార్యకర్తలు బీజేపీలో చేరుతున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన 40మంది ఇతర పార్టీ కార్యకర్తలు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్‌ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయన్నారు. కేంద్ర పథకాలపై గ్రామ స్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించి బీజేపీ బలోపేతానికి కృషిచేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం బీజేపీలో చేరిన వారు శ్రీధర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో త్రిపురారం మండల బీజేపీ అధ్యక్షుడు నర్సింగ్‌ యాదగిరి పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి



దేవరకొండ: మాట్లాడుతున్న ఎంజీయూ ఎన్‌ఎస్‌ఎస్‌ కోఆర్డినేటర్‌ డా. మద్దిలేటి

దేవరకొండ: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు కావాలని మహాత్మాగాంధీ యూనివర్సిటీ(ఎంజీయూ) ఎన్‌ఎస్‌ఎస్‌ కోఆర్డినేటర్‌ డా. మద్దిలేటి అన్నారు. దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న దేవరకొండ గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్‌ విద్యార్థినులు గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్‌ స్పెషల్‌ క్యాంపును మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్‌ విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని అన్నారు. అనంతరం గ్రామంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్‌ దీప్లానాయక్‌, ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్‌, కళాశాల ప్రిన్సిపాల్‌ డా. శ్యామల, ప్రోగ్రాం అధికారి భవానిలక్ష్మి, కళాశాల అధ్యాపకులు సుచిత్రారాణి, విజయలక్ష్మి, బాలాజీ, గణేష్‌, హరిత తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో అభినందనీయం

మిర్యాలగూడ అర్బన్‌: విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్‌ ప్రోగ్రాంలో భాగస్వాములై సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్‌ కోఆర్డినేటర్‌ డా. మద్దిలేటి అన్నారు. గత వారం రోజులుగా మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్‌ ఆధ్వర్యంలో మండలంలోని ఆలగడప, యాద్గార్‌పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న స్పెషల్‌ క్యాంపులు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా యాద్గార్‌పల్లిలో ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం బాబు జగ్జీవన్‌ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్‌ ప్రోగ్రాం ఆఫీసర్‌ నర్సింహ కోటయ్య, జె. నరేందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్‌ దుండిగాల యాదమ్మ శ్రీనివాస్‌, ఎంపీటీసీ వెంకమ్మ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌, వెంకటయ్య తదితరులున్నారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న 'పది' పరీక్షలు

నిడమనూరు: పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మంగళవారం రెండో రోజు హిందీ పరీక్షకు నిడమనూరు మండలంలో ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మండలంలో మూడు పరీక్షా కేంద్రాలలో మొత్తం 470 మంది విద్యార్థులకు గాను 468 మంది పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లను, పోలీసు బందోబస్తును ఎస్‌ఐ శోభన్‌బాబు పర్యవేక్షించారు. రెండు పరీక్ష కేంద్రాలను తహసీల్దార్‌ ప్రమీల, ఎంఈఓ బాలునాయక్‌ సందర్శించారు.

కొండమల్లేపల్లిలో నలుగురు గైర్హాజరు..

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నాలుగు పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో మంగళవారం హిందీ పరీక్షకు మొత్తం 819 మంది విద్యార్థులకు గాను 815 మంది హాజరైనట్లు ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్‌ సూపరింటెండెంట్లు తెలిపారు. నలుగురు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

త్రిపురారంలో ఒకరు..

త్రిపురారం: మండలంలోని త్రిపురారం జెడ్పీహెచ్‌ఎస్‌, కంపాసాగర్‌ పరిధిలోని టీఎస్‌ మోడల్‌ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలలో మంగళవారం హిందీ పరీక్షకు మొత్తం 367 మంది విద్యార్థులకు గాను 366 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ బాలాజీనాయక్‌ తెలిపారు.

డిండిలో ఒకరు..

డిండి: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో పరీక్ష కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన హిందీ పరీక్షకు 400 మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరైనట్లు ఆయా కేంద్రాల ఇన్‌చార్జులు తెలిపారు. ఫ్లయింగ్‌ స్క్వాడ్‌ అరుంధతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

ఐకేపీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని వినతి



ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్‌ నాయకులు

మిర్యాలగూడ: నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వం వెంటనే ఐకేపీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్‌) జిల్లా అధ్యక్షుడు ధనావత్‌ సిద్ధునాయక్‌ డిమాండ్‌ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యం అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. కల్లాలు, రోడ్ల మీదనే ధాన్యం ఉంచి రాత్రివేళ కాపలాగా ఉండడంతో రైతులు విషసర్పాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాలునాయక్‌, తారాసింగ్‌, పవన్‌నాయక్‌, శివనాయక్‌, రామునాయక్‌, కిరణ్‌నాయక్‌, నాగునాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత

త్రిపురారం: మండలంలోని పెద్దదేవులపల్లిలో బీజేపీ అనుబంధ సంఘాలకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగ్‌ యాదగిరి మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. బీజేపీ మండల కార్యదర్శిగా దామెర సంతోష్‌, యువ మోర్చా అధ్యక్షుడిగా గోవర్ధన, ఓబీసీ మండల అధ్యక్షుడిగా మేకల రామకృష్ణ, పెద్దదేవులపల్లి శక్తి కేంద్రం ఇన్‌చార్జిగా గడికోట గోపి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి సింగం జ్యోతి, కిలారి సైదులు, జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, కేతావత్‌ రమేష్‌నాయక్‌, వీరమల్ల రాంబాబు, ధనావత్‌ లచ్చునాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

నిడమనూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని(పీహెచ్‌సీ) డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కే. రవి మంగళవారం సందర్శించారు. పీహెచ్‌సీలోని పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆరోగ్య మహిళ కార్యక్రమం ఏవిధంగా నిర్వహిస్తున్నారని అక్కడి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డాక్టర్‌ మాధవ్‌కుమార్‌, సీహెచ్‌ఓ స్వామి, వెంకన్న, శౌరెక్కు, జలీల్‌ తదితరులు ఉన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



అంగడిపేట ఎక్స్‌ రోడ్‌ వద్ద బ్లాక్‌ స్పాట్‌లను గుర్తిస్తున్న సీఐ శ్రీనివాస్‌ తదితరులు

పెద్దఅడిశర్లపల్లి: రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కొండమల్లేపల్లి సీఐ శ్రీనివాస్‌ తెలిపారు. మంగళవారం మండలంలోని కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి ఆయన ప్రమాదాల నివారణకై బ్లాక్‌ స్పాట్‌లను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారిపై వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వాహనదారులు అన్ని ప్రమాణాలు పాటిస్తూ ప్రయాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రంజిత్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

జోడో యాత్రను ప్రారంభించిన మాజీ మంత్రి జానారెడ్డి

అడవిదేవులపల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్‌ సే హాత్‌ జోడో యాత్రను మంగళవారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌ జెండాను ఆవిష్కరించి మండల కేంద్రంలోని మైసాసురమ్మరిని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కేతావత్‌ శంకర్‌నాయక్‌, మిర్యాలగూడ బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్‌, మండల పార్టీ అధ్యక్షుడు రమావత్‌ బాలునాయక్‌, గ్రామ అధ్యక్షులు హనుమంతు, గుండా శ్రీనివాస్‌రావు, కాంతారెడ్డి, గాజుల శ్రీనివాస్‌, బండి నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌ తదితరులు ఉన్నారు.



మైసాసురమ్మరిని అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న కుందూరు జానారెడ్డి

ఓడీఎఫ్‌ ప్లస్‌పై శిక్షణ



శిక్షణలో మాట్లాడుతున్న స్వచ్ఛ భారత్‌ మిషన్‌ జిల్లా కోఆర్డినేటర్‌ శంకర్‌బాబు

మిర్యాలగూడ: జిల్లా గ్రామీణ స్వచ్ఛ భారత్‌ మిషన్‌ ఆధ్వర్యంలో మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో ఓడీఎఫ్‌ ప్లస్‌పై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్‌ మిషన్‌ జిల్లా కోఆర్డినేటర్‌ జి. శంకర్‌బాబు ఓడీఎఫ్‌ ప్లస్‌, ఓడీఎఫ్‌ సుస్థిరత, ఘన వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్‌ నిర్వహణపై టీపీలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్‌ఏలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మూర్తి, ఎంపీఓ డి. మోహనసింగ్‌ అహ్మద్‌, నర్సింహాచారి, మోహనొద్దిన్‌, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్‌ఏలు, టీపీలు, సంఘం బంధం సభ్యులు, ఏఎన్‌ఎంలు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.